# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 233 | హైదరాబాద్ | శుక్రవారం | 06- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- ఆదేశించిన హైకోర్టు



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్

మిగతా 2లో..

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తాం
- : వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య
- కేసీఆర్ సభకు వచ్చి సూచనలివ్వాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం అంటే 64

మిగతా 2లో...

## ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై హైకోర్టు కీలక ఆదేశాలు

- భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు
- ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏఏజీ
- నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏఏజీ



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలని న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. భోజనం వికటించి విద్యార్థులు

మిగతా 2లో...

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

- డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్
- సీఎంగా ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్
- ముంబైలోని ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని, ఏపీ సీఎం, కేంద్రమంత్రులు

2లో



## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

11మందికి చోటు...
ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు



2లో

## తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది

- ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుంది : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి గచ్చిబౌలి పీఎస్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకొని బీఆర్ఎస్ నేతలను కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పాడి కౌశిక్ రెడ్డి ఏసీపీకి ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకొని బంజారాహిల్స్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. అక్కడ ఏసీపీ లేకపోవడంతో సీఐని ఫిర్యాదు తీసుకోవాలని పాడి కౌశిక్‌రెడ్డి కోరారన్నారు. సీఐని ప్రశ్నించినందుకు

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు కీలక నేతలు

- కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- అదే బాటలో బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సమక్షంలో చేరిక



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో వారు అధికార పార్టీలో చేరారు. ఆత్రం సక్కు 2009, 2019లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈ రెండు పర్యాయాలు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచే విజయం సాధించారు. 2018లో

2లో..

# హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

మెదటిపేజీ తరువాయి

అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగ స్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శు ద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెం డో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీ డియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీ డియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోదైంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోదైంది. ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని విమర్శించారన్న కారణంతో కేసు నమోదు చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

మెదటిపేజీ తరువాయి

మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.
కుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళుతున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు.కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే ప్రభుత్వం ఇల్లు చెందాలనేది తమ లక్ష్యమన్నారు.

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హాఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

# షిండే శఖం ముగిసింది..

- ఆయన మళ్లీ సీఎం కాలేరు
- సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఫడ్నవీస్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదానంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.
ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, ఏపీ సీఎం చంద్రబాబు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, యూపీ సీఎం యోగి



ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది సీఎంలు హాజరయ్యారు.

# ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు



ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

- ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్

శ్రీహరికోట, ప్రజాక్షేత్రం:

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిలైట్లతో ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3



మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది

మెదటిపేజీ తరువాయి

కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టారంటూ మండిపడ్డారు. ఉదయం 10 గంటలకు అరెస్టు చేస్తే ఇప్పటి వరకు రిమాండ్ చేయలేదని ఆరోపించారు.
పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లినందుకు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు ఇతర నేతలను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తుందని.. పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలను కోర్టు మూసిన తర్వాత పంపించాలనే జాప్యం చేస్తున్నారని.. ఇందిరమ్మ రాజ్యం కాదని.. పోలీసుల రాజ్యం నడుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీని తలపిస్తుందని.. అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై హైకోర్టు కీలక ఆదేశాలు

మెదటిపేజీ తరువాయి

అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని సూచించింది. తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా వేసింది.భోజనం వికటించిన ఘటనల్లో రెండు కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఏఏజీ కోర్టుకు తెలిపారు. బాధ్యులను ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన భోజనాన్ని అందించడానికి ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచామని వెల్లడించారు. అయితే, పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలుండాలని పిటీషనర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కమిటీలు సరిగ్గా పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరగా అన్ని కమిటీలు పనిచేస్తున్నాయని ఏఏజీ తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన పలువురు కీలక నేతలు

మెదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో ఓడిపోయారు.
ఆదిలాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నేత సోయం బాపురావు 2019లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2024లో బీజేపీ గోడం నగేశ్‌కు టిక్కెట్ ఇచ్చింది. ఆయన అప్పటి నుంచే అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో వారు కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఢిల్లీలో కొంత మెరుగు పెరుగుతున్న గాలిలో నాణ్యత



ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముండ్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన

- ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# సింహాచలం పుణ్యక్షేత్రంలో జ్ఞాన విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజాపిత బ్రహ్మాకుమారీస్ సంస్థ వినతి




**విశాఖపట్నం, డిసెంబర్ 5(ప్రజాక్షేత్రం):**

ప్రజాపిత బ్రహ్మాకుమారీస్ ఈశ్వరియ విద్యాలయం సారధ్యంలో విశాఖలోని సింహాచలం పుణ్యక్షేత్రంలో లక్షలాదిమంది భక్తుల సందర్శనార్ధం "జ్ఞాన విజ్ఞాన కేంద్రం" ఆధ్యాత్మిక మ్యూజియం, ప్రథమ చికిత్సలయం ఏర్పాటు చేయడానికి కావలసిన స్థలం కోసం విశాఖకు గురువారం వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తున్నామని ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకులు రమాదేవి తెలియజేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు, విద్యార్థులకు,యువతకు సనాతన ధర్మంతో పాటు జ్ఞాన విజ్ఞాన అంశాలు తెలియజేయడానికి ఆధ్యాత్మిక సంగ్రహలయము, భక్తుల ప్రథమ చికిత్స కోసం హాస్పటల్ ఏర్పాటు చేయడానికి తమ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియా విద్యాలయం మీడియా వింగ్ సర్వీస్ ఒక ఉన్నతమైన నిర్ణయం తీసుకొని గత సెప్టెంబర్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలియజేశారు. ఇంతే కాకుండా ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల మీటింగ్ సమయంలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కార్యవర్గం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రితో పాటు 14 మంది మంత్రులను కలసి తమ ఆధ్యాత్మిక పరమైన మ్యూజియంను నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని సింహాచలం దేవస్థానం దిగువ భాగంలో కేటాయించవలసిందిగా నివేదిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రానికి దేశానికి వన్నె తెచ్చే విధంగా, గర్వకారణంగా నిలిచే విధంగా ఈ ఆధ్యాత్మిక మ్యూజియం సనాతన ధర్మాన్ని అద్దం పట్టే విధంగా వివిధ దేవతల విగ్రహాలతో పాటు, సామాజిక, నైతిక విలువలు తెలియచేసే విధంగా అన్ని వయసుల వారికి ఆత్మజ్ఞానాన్ని బోధించుటకు సుందరమైన చిత్రాలను అమర్చాలను కుంటున్నామన్నారు. చదువుకునే విద్యార్థులకు సైన్స్ పరమైన ఆధ్యాత్మికతను కలిపి జ్ఞాన విజ్ఞానమును బోధించుటకు మరిన్ని చిత్రాలను ఏర్పాటు చేయదలచుకున్నామన్నారు. భక్తులకు వైద్య సౌకర్యార్థం ఒక చిన్న చికిత్సాలయమును ప్రథమ చికిత్స కొరకు రెండు గదులతో ఏర్పాటు చేయదలుచుకున్నామన్నారు. వీటి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సింహాచలం కొండ దిగువ ప్రాంతంలో భక్తులు మెట్లుఎక్కే చోట ఒక వెయ్యి గజాలను స్థలం మా సంస్థకు ఇప్పించవలసిందిగా కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వం దయచేసి వెయ్యి గజాలలో ఆధ్యాత్మిక సంగ్రహాలయాన్ని నిర్మించడమే కాకుండా ఈ చికిత్సాలయాన్ని కూడా నిర్మించడానికి దిగువ సింహాచలం ప్రాంతంలో భక్తులకు అనుకూలంగా స్థలాన్ని కేటాయించగలరని ఆశిస్తున్నామన్నారు. శారీరక, మానసిక, సామాజిక ఆధ్యాత్మిక నిరంతర సేవలను ప్రజానీకానికి ఉచితంగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ అందివ్వగలదని తెలిపారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలలో చదువుకుంటున్న విద్యార్థు లు, యువతకు సరైన మార్గదర్శకం లేకపోవడంతో గంజాయి వంటి మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు, డ్రగ్స్ కు బానిసలుగా మారి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీరికి సమాజం పట్ల సరైన అవగాహన కల్పించడానికి ఉపయోగపడే విధంగా శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక బోధనలు చేసే విధంగా, మంచి మార్గదర్శకం చేసే విధంగా జ్ఞాన విజ్ఞాన కేంద్రం ఆధ్యాత్మిక మ్యూజియం ఎంతో అవసరమన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఎంతో డబ్బు వెచ్చించి, ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యాసంస్థలకు పంపిస్తుంటే సమాజ విద్రోహ శక్తుల మూలంగా చెడు దారి పట్టి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థానంలో జ్ఞాన విజ్ఞాన కేంద్రం ఆధ్యాత్మిక మ్యూజియం ఏర్పాటు చేయడం ద్వారా అందరికీ ఉపయుక్తంగా ఉంటుందని ఆమె తెలిపారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సింహాచలంలో స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సమా వేశంలో సంఘమిత్ర సోషల్ సర్వీసెస్ సూరిబాబు, బ్రహ్మకుమారిస్ ప్రతినిధి నారాయణమూర్తి, బ్రహ్మకుమారిస్ మణి తదితరులు పాల్గొన్నారు.

# 8న జర్నలిస్టుల వన సమారాధన

- వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వాహన



**సీతంపేట.. డిసెంబర్ 5(ప్రజాక్షేత్రం):**

నగరములోని శివాజీపార్కులో డిసెంబర్ 8న ఆదివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు లు తెలిపారు. గురువారం పౌరగ్రంథాలయంలో ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియమ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల వన సమారాధన నిర్వహిస్తున్నామని ఈ సారి కూడా ఆదివారం ఉదయం నుంచి అల్పాహారంతో ప్రారంభమై మౌనిక కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీడిప్ కొనసాగుతాయన్నారు. మధ్యాహ్నం విందు భోజనం అనంతరం ఇతర కార్యక్రమాలతో ముగుస్తా యన్నారు. ఇందుకు సంబంధించి తమ కార్యవర్గం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, ఇరోతి ఈశ్వరరావు, మధన్, స్మాల్ అండ్ మిడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్, కె.శ్రీనివాస రావు, అర్బన్ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దవళేశ్వరం రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రామకృష్ణ, ఆయా కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు పై అక్రమ కేసు

- భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 5(ప్రజాక్షేత్రం)**

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావుపై రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపుతో అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పత్రికా సమావేశంలో తెలియజేశారు. బుధవారం హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన భయపడకుండా తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు హరీష్ రావు అని అలాంటి నాయకుడు రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడరని మీరు ఎన్ని కేసులు పెట్టినా, మీ ఎగవేతలను ప్రశ్నిస్తూనే ఉంటామని. ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో లాఠీలకు, తూటలకు ఎదురొడ్డి నిలిచిన పోరాట సింహం హరిష్ రావు. అలాంటి నాయకుని జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాకు ఉద్యమాలు కొత్తకాదు అరెస్టులు కొత్తకాదు,జైళ్ళు కొత్తకాదు ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి హరీష్ రావు టార్గెట్ గా అక్రమ కేసులు నమోదును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల నగేష్, మన్నె దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా గారితో కలిసి ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె





**ములకలపల్లి డిసెంబర్ 5 (ప్రజాక్షేత్రం):**

మండలం కేంద్రంలోని తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు గారితో కలిసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ట్రయల్ రన్ ప్రారంభించారు అనంతరం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించినందున వారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి పాలాభిషేకం చేశారు అనంతరం మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్న శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఇరిగేషన్ అధికారులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం

- 100 రోజుల్లో హామీల అమలు ఎటుపాయె..?
- వృద్దులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై డిప్యూటీ తహసిల్దార్‌కు బీజేపీ నేతల ఫిర్యాదు



**శంకర్ పల్లి డిసెంబర్ 05 (ప్రజాక్షేత్రం):**

ఆరు గ్యారెంటీలు 60 మోసాలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని బీజేపీ నేతలు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని గురువారం పట్టణ చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం అన్నారు. 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తిరుతాం అని చెప్పిన మాటలు ఎటుపాయె అని ప్రశ్నించారు. వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే అన్నారు. 6 గ్యారంటీలు కాస్త 60 మోసాలుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని ఏడాది పాలనలో ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మోకిల మాజీ సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు భయానంద్, బాబు నాయక్ పాల్గొన్నారు.

# నల్తూరు గ్రామంలో మైనింగ్ ఏ,డి,సంగారెడ్డి ఎమ్మార్వో జిన్నారం కంకర క్వారీ క్రెషర్ గురించి పర్యటన

- నల్తూరు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్న అధికారులు



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 5 ప్రజాక్షేత్రం**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజవర్గం జిన్నారం మండలం నల్తూరు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 160 గల భూమి లో గత కొన్ని రోజుల కింద క్రెసర్ యాజమాన్యం ఇటచి సహాయం తో చదును చేస్తున్న సమయం లో గ్రామస్థులు ఆడుకొని సంబదిత కార్యలయం సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతి



పత్రం ఇచ్చి జిన్నారం మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వోకి ఆంజనేయ స్వామి అనంతరం సంగారెడ్డి మైనింగ్ ఏ,డి, జిన్నారం ఎమ్మార్వో పోలీస్ అధికారు లతో క్రెసర్‌కు సంబంధించిన సర్వే నెంబర్ 160 ను పరిశీ లించడం జరిగింది ఈ క్రమంలో గ్రామస్తులు అధికారులతో క్రెసర్ వద్దు అని తక్షణమే క్రెసర్ లైసెన్స్ అనుమతులను రద్దు చేయాలనీ కోరడంతో క్రెసర్ యాజమాన్యంతో అధికారులు మాట్లాడి ఇటచి ని తక్షణమే తీసివేయాలి అని క్రెసర్ యాజమాన్యనికి తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నరు

# దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాక రమేష్

**దమ్మపేట డిసెంబర్ 5 (ప్రజాక్షేత్రం):**



కాక.రమేష్ అనే నేను ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎన్నికలలో దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం మీ అందరికీ విదితమే.. ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాలలో దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా నేను ఘన విజయం సాధించడం జరిగింది.. ఇంతటి ఘన విజయానికి ఎంతో సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు మండల యూత్ కాంగ్రెస్ అభిమానులకు, శ్రేయోభిలాసులకు మరియు ప్రత్యేకంగా మన ఎమ్మెల్యే శ్రీ జారే ఆది నారాయణ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. అలాగే ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులు భట్టిగారు, పొంగులేటి గారు, తుమ్మల గారికి ప్రత్యేక ధన్యవాదాలు.. ఒక కాంగ్రెస్ కార్యకర్త గా ఇప్పటి వరకు నా సేవలు అందించాను..ఈ పదవి తో కాంగ్రెస్ పార్టీ నాకు మరింత బాధ్యతను పెంచింది..మండల యూత్ ప్రెసిడెంట్‌గా మరింత సమర్థవంతంగా నా బాధ్యతను నిర్వ హిస్తూనా వంతు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటాను. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, నా తోటి సోదర, సోదరీమణులకు, నా ఆత్మీయ మిత్రులకు మరోసారి నా హృదయ పూర్వక ధన్యవాదాలు .

# ఇదెక్కడి న్యాయం?

- ఇదేం ప్రజా స్వామ్యం ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా
- ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన
- మాజీ తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి



**నర్సాపూర్ నియోజవర్గం డిసెంబర్ 5 ( ప్రజాక్షేత్రం)**

ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు హరీష్ రావు గారి తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## AILAJ (ఐలాజ్)రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి రాష్ట్ర నాయకులు బుగత శివ పిలుపునిచ్చారు



**శంకవరం డిసెంబర్ 5 ప్రజాక్షేత్రం ప్రతినిధి**

ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఐలాజ్ మొదటి రాష్ట్ర మహాసభ ఈ నెల 8 తేదీ ఆదివారం కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ శేషాద్రిసదన్‌లో నిర్వహించే మహాసభకు న్యాయవాదు లంద రూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సందర్భంగా బుగత శివ మీడియాతో మాట్లాడారు న్యాయవాదులకు రక్షణ చట్టం తీసు కురావాలని, న్యాయవిద్య చదువుతున్న విద్యార్థులకి కనీస వసతులు కల్పిం చాలని,న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పిలుపునిచ్చా రు .న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడడంలో అలుపెరుగని పోరాటం చేస్తుందని రాష్ట్ర నాయకులు బుగత శివ అన్నారు ఈ కార్యక్రమంలో ఐలాజ్ నాయకులు అవసరాల దేవి ప్రత్తిపాడు బార్ న్యాయవాదులు బండారు నరసింహా రావు బత్తుల రవి కుమార్ యడ్ల శ్రీనివాస్ జోగా ప్రసాద్ జొన్నాడ రాజేష్ బొడ్డు శ్రీను గ్రామ ప్రముఖులు లొల్ల వెంటేశ్వరావు ఇటంశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

శుక్రవారం 06 డిసెంబర్ 2024

# అజ్మీర్ దర్గా జోలికి వస్తే ఖబడ్దార్

- ప్రధాని మోడీకి వ్యతిరేకంగా జరుగుతున్న అంతర్గత కుట్రలో భాగమా......?
- ముస్లింలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలన్న అరాచక శక్తుల పన్నాగమా....?
- అజ్మీర్ దర్గా హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీక
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అహెలే సున్నత్ జమాత్ కో కన్వీనర్ అల్తాఫ్ బాబా




**నంద్యాల డిసెంబర్ 05 (ప్రజాక్షేత్రం):**

మన ప్రధాని మోడీ మరియు అమిత్ షాలను గద్దె దించేయడానికి అంతర్గతంగా ఏమైనా కుట్ర జరుగుతుందా అందులో భాగంగానే అజ్మీర్ దర్గా వివాదం జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర కో కన్వీనర్ అల్తాఫ్ బాబా. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వయంగా శివలింగాల పేరుతో వివాదాలు చేయొద్దు అని, బాబ్రీ మసీదు మాత్రమే తమ లక్ష్యమని, దానిని అడ్డం పెట్టుకొని ప్రతి మసీదు, దర్గా కింద శివలింగాలు ఉన్నాయని వివాదాలు సృష్టించొద్దని చెప్పినా కావాలని కొన్ని దుష్టశక్తులు ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించే విధంగా ముస్లిం సామాజిక వర్గాన్ని రెచ్చగొడుతున్నారంటే భారీ ఎత్తున ఏదో కుట్ర దాగి ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. మూడోసారి ప్రధానమంత్రి పీఠం ఎక్కి విజయ పథంలో ఉన్న నరేంద్ర మోడీకి ఈ గొడవల సాకు చూపించి యోగి గారిని ప్రధాని చేయాలా లేక ఇంకెవరినైనా ప్రధానమంత్రి కుర్చీలో కూర్చోబెట్టాలనే కుట్ర ఏమైనా దాగి ఉందా అన్నారు. ఈ వివాదాలు సృష్టిస్తున్న వ్యక్తులు ఆర్ఎస్ఎస్ చీఫ్ మహాన్ భగవత్ మాటలను సైతం లెక్క చేయ కుండా వివాదాలు సృష్టిస్తున్న వారిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.850 సంవత్స రాల చరిత్ర కలిగి భారతదేశంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన అజ్మీర్ దర్గా ఖాజా గరీబ్ నవాజ్ దర్గాను వివాదాస్పదం చేయటం ఎంతోమంది హిందూ ముస్లిం భక్తుల మనో భావాలు దెబ్బతీయటమే అవుతుంది. ప్రశాంతమైన భారత దేశంలో రోజుకో వివాదంతో ముందుకు వెళుతున్న అరాచక శక్తుల ఉద్దేశం ఏమిటో అర్థం కాని పరిస్థితిలో ఉంది. ... రామరాజ్యం అంటే అందరూ సుఖంగా సంతోషంగా ప్రేమాభిమానాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించడమే కదా! రాక్షసత్వాన్ని పెంచి పోషించి రోజుకో వివాదంతో ముందుకు వెళ్తున్న దుర్మార్గమైన చర్యలకు ఏదో విధంగా ముస్లింలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలనుకుంటున్న అరాచక శక్తుల పతనం అజ్మీర్ దర్గాతో మొదలవడం ఖాయం. అజ్మీర్ దర్గా హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీక ఎంతోమంది భారతీయుల విశ్వాసాలకు దేశం గర్వించదగ్గ జగద్గురువులు మహనీయులు ఖాజా గరీబ్ నమాజ్ దేశానికే గర్వకారణం. ఈ దేశంలో కులాలకు మతాలకు అతీతంగా ప్రేమించు ప్రేమని పంచు అని సూత్రాన్ని దేశ ప్రజలందరూ పాటిస్తూ అరాచక శక్తులు చేస్తున్న దుశ్చర్యను అందరూ ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా విశాఖ నుంచి తరలిపోతున్న బియ్యాన్ని అరికట్టాలి

- మంత్రి నాదెండ్ల మనోహార్‌కి వినతిపత్రం అందజేసిన డాక్టర్ కందుల



**విశాఖపట్నం, డిసెంబర్ 5(ప్రజాక్షేత్రం):**

అక్రమంగా విశాఖ నుంచి తరలిపోతున్న అక్రమ రవాణాను అరికట్టాలని గంగవరం పోర్టులోకి వెళ్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి పంపించాలని, ఇక్కడ గట్టి నిఘా పెట్టాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు విజ్ఞప్తి చేసారు. గురువారం ఆయన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకోసం రాష్ట్రం సుమారుగా రూ.5,500 కోట్లతో బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు. దానికి ట్రాన్స్పోర్టు ఖర్చులు, వాహనాల ఖర్చులు ఇతరత్రా ఖర్చులతో కలపగా దాదాపు రూ.1,550 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు. నిరుపేదలకు ఇస్తున్నటువంటి బియ్యం ఉపయోగకరగా లేదని అన్నారు. ఈ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశానికి ఈ మాఫియా అమ్ముకుని కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటుందని పేర్కొన్నారు. రూ.38 లకు కొనుగోలు చేస్తున్న ఈ బియ్యం బదులు కార్డుదారులకు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు వేస్తే వారికి నచ్చిన బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటారని అన్నారు. దీని వల్ల అలాగే రూ.1,550 కోట్ల రూపాయిల ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. దయచేసి అసెంబ్లీలో తీర్మాణం చేసి ఈ అవకాశం ప్రజలకు కల్పిస్తే బాగుంటుందని డాక్టర్ కందుల సూచించారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక




**భీంగల్ డిసెంబర్ : 5 (ప్రజాక్షేత్రం) :**

భీంగల్ మండలంలోని బడా భీంగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జంగం ప్రభు,దండు పోషన్న గురువారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ షాపింగ్ మాల్‌గా కళ్యాణి పునః ప్రారంభం

**గోపాలపట్నం, డిసెంబర్ 4(ప్రజాక్షేత్రం):**

గోపాలపట్నం వస్త్ర ప్రపంచంలో ప్రఖ్యాత పేరుగాంచిన కళ్యాణి షాపింగ్ మాల్ నేడు ఎస్స్ ఆర్ షాపింగ్ మాల్ గా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా హిరొ కిరణ్ అబ్బవరం (క చిత్రం హీరొ) ప్రత్యేక అతిథిగా పునః ప్రారంభం అయ్యింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గోపాలపట్నంలో ఇరవై సంవత్సరముల క్రితం ప్రారంభమైన ఎస్సార్ షాపింగ్ మాల్ నేడు ప్రత్యేక షాపింగ్ మాల్స్‌లో ఒకటిగా పేరు పొంది నేడు రాష్ట్రమంతటా పదమూడు బ్రాంచ్‌లుగా విస్తరించడం చూస్తే ఈ ప్రాంత వాసిగా ఆనందంగా ఉన్నదని అన్నారు, ముందుగా ఎమ్మెల్యే గనబాబు రిబ్బన్ కట్ చేసి తదుపరి ఆయన చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ను పునః ప్రారంభించారు, షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రఖ్యాత సినిమా హీరో ('క' సినిమా హీరో) కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ కి వచ్చి మిమ్మల్ని అందరిని అలరించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని,ఇరవై సంవత్సరముల క్రితం గాజువాకలో మొదటి బ్రాంచిగా ప్రారంభమైన ఎస్ఆర్ షాపింగ్ మాల్ నేడు రాష్ట్రంలో పదమూడు బ్రాంచ్ లు గా విస్తరించడం గొప్ప విషయమని ఈ సందర్భముగా ఎస్ ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు, అలాగే విశాఖ వాసులు ఎంతో సౌమ్యులని, నన్ను నా సినిమాలను ఇంతగా ఆదరిస్తున్న




విశాఖ ప్రజలకు రుణపడి ఉంటాను అన్నారు, షాపింగ్ మాల్ ప్రొప్రైటర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రెండువేల ఐదు సంవత్సరం లొ గాజువాక లో మొట్టమొదటి ఎస్ఆర్ షాపింగ్ మాల్ బ్రాంచ్ ప్రారంభమై నేడు రాష్ట్రంలో పదమూడు బ్రాంచ్ లు గా విస్తరించడం ఆనందంగా ఉందని, ఎస్ ఆర్ షాపింగ్ మాల్ లొ అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలతో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో మేము నేడు ఈ స్థాయికి చేరుకోగలిగేమన్నారు, అలాగే ఈరోజు నుంచి సంక్రాంతి వరకు ఎస్ ఆర్ షాపింగ్ మాల్ లొ ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు, కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమాన్యం ప్రసాద్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, మేనేజర్ రాము, స్థానిక తెదేపా నాయకులు నారి పిన్ని సత్తిరాజు, నాయుడు బాబు, జనసేన నాయకులు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదు...

- ఎంఈఓ నర్సింగ్ రావు.
- ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**పెద్దేముల్ డిసెంబర్ 5(ప్రజాక్షేత్రం):**

అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని మండల విద్యాధికారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన పిల్లలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, మండల విద్యాధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీపడే సత్తా దివ్యాంగులకు ఉంటుందని ఆయన అన్నారు. మనిషికి చేయాలని ఆరాటం ఉంటే చాలు, ఎంతటి ఆటంకానైనా అవలీలగా ఎదుర్కోవచ్చని తెలిపారు. అదేవిధంగా వైకల్యం మనిషికే కానీ మేధస్సుకు కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సునీత, జోజప్ప, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అన్నపూర్ణ, అనిత, ఐఆర్పి శ్రీనివాస్ గౌడ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీకాంత్, ఎమ్మార్సీ సిబ్బంది, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపతి గూడెంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్న ప్రసరణ చేసిన అంగన్వాడీ కేంద్రం






**సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం డిసెంబర్ 5( ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గూడెం గ్రామంలో ప్రజా పరిపాలన లో భాగంగా గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసిన అంగన్వాడి కేంద్రం తరపున లక్ష్మీపతి గూడెం గ్రామంలో ఉన్న పిల్లలకు అన్న ప్రసరణ అంగన్వాడి కేంద్రం లో చేసిన అంగన్వాడి టీచర్ యాదమ్మ .ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ లావణ్య అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే సత్యప్రభ

**ప్రత్తిపాడు డిసెంబర్.5 ప్రజాక్షేత్రం**

ప్రత్తిపాడు నియోజవర్గం ఎమ్మెల్యే సత్య ప్రభ రాజ ఆధ్వర్యంలో సిసి రోడ్లు నిర్మాణం శత వేగంగా జరుగుతున్న పలు గ్రామాలలో అభివృద్ధి. పనులు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పాలన సాధ్యమని ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి కచ్చితంగా నెరవేర్చి తీరుతుందని కూటమి కార్యకర్తలు మరియు జనసైనికులు ఖండించి చెబుతున్నారు. గత ప్రభుత్వంలో మురికివాడలా తయారైన రోడ్లపై వెలుగులు నింపే దిశగా






ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని. ప్రజలుకు అభివృద్ధి చేయడంలో ఏమాత్రం వెనకడుగు వేసే సమస్య లే దంటు కూటమి కార్యకర్తలు ప్రజలు మా కూటమిని నమ్మి ఓటు వేసినందుకు అభివృద్ధి ఒకటే కాకుండా ప్రతి వాటర్ గుండెల్లో నిలిచి పోయేలా మా ప్రభుత్వం పని చేస్తుంది మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ప్రభుత్వానికి అభివృద్ధి ఒక్కటే ప్రధాన కారణమని అదే దశలో కొనసాగుతుందని కూటమి కార్యకర్తలు జన సైనికులు నాయకులు అన్నారు

## అశ్వరావుపేట సెంట్రల్ లైటింగ్ పరిశీలించిన ఎమ్మెల్యే జారే



**అశ్వారావుపేట డిసెంబర్ 5 (ప్రజాక్షేత్రం):**

మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించి నూతనంగా నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలు ప్రారంభించారు. మల్లాయిగూడెం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కు అక్కడి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే విధుల్లో అలసత్వం వహిస్తున్న మల్లాయిగూడెం స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.



## పోలింగ్ స్టేషన్ పరిశీలన ఎంపీఓ సంజయ్ కుమార్

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 5 (ప్రజాక్షేత్రం)**




జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని రాయిపల్లి తండా గ్రామపంచాయతీ అవాస గ్రామమైన పర్వతాపూర్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌ను గురువారం జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి అమృత సందర్శించి పరిశీలించారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అనంతరం రయిపల్లి తండా గ్రామపంచాయతీ సందర్శించి రికార్డులు పరిశీలించారు పల్లెప్రగతి పనులు చూశారు కార్యక్రమంలో యంపివో సంజయ్ కుమార్ పంచాయతీ కార్య దర్శి సంగయ్య స్వామి, అంగన్వాడి టీచర్ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 20 వ రోజు జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా

**ఏలేశ్వరం డిసెంబర్ 5 ప్రజాక్షేత్రం ప్రతినిధి**

ఏలేశ్వరం: మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరి కార్మికులు ధర్నా గురువారం 20 వ రోజు చేరుకుంది. ఈ ధర్నా శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత నెల 16 వ తేదీన జీడిపిక్కలు ఫ్యాక్టరీ యాజమాన్యం అర్ధాంతరంగా ఫ్యాక్టరీ మూసివేసి కార్మికుల పొట్ట కొట్టింది అన్నారు. గత 20 రోజులుగా కార్మికులు ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యానికి కానీ, ప్రభుత్వానికి గాని చీమకుట్టినట్టు లేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు గుప్పించిందన్నారు. ఉన్న ఫ్యాక్టరీలు మూతపడి ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ఫ్యాక్టరీని



తెరిపించి 409 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, కె చక్రధర్, సిహెచ్ గోవిందు, ధర్మాజీ, ఎస్ జయలక్ష్మి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, జి వరలక్ష్మి, శివలక్ష్మి, టి దేవి, పెద్ద ఎత్తున మహిళ కార్మికులు ఉన్నారు.

